RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 203 పేజీలు - 08 శుక్రవారం 19 జూన్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

- పౌరసత్వం, నివాస ధృవీకరణ తదితరాలకు వాడరాదు
- పిటిషన్‌పై సుప్రీం విచారణ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 18:** ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్ గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్‌కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్ ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు వెంటను స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మో హనలతో కూడిన ధర్మాసనం, న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్‌ను మిగతా2లో...

## హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

- నేడు ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 18:** నగరంలో జనసేన తెలంగాణ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటలకు మల్కం చెరువు సమీపంలోని పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారు. ఈ నూతన కార్యాలయంతో తెలంగాణలో పార్టీ విస్తరణకు పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టనున్నారని మిగతా2లో...



## వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

- 30న రైతు భరోసా నిధులు విడుదల
- మధిర వేదికగా సిఎం రేవంత్ చేతుల మీదుగా అందచేత
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 18:** ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి

మిగతా2లో...

## ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

● పేదల జోలికి వెళ్లకుండా..కబ్జాదారుల భరతం పడుతోంది ● హైదరాబాద్ కాలుష్యం నివారించేందుకే వనమహోత్సవం ● ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది ● మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం ● గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం ● మొక్కను నాటి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/రంగారెడ్డి,జూన్ 18:** ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతు న్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో మిగతా2లో...

## పవన్ కళ్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు

కెటిఆర్ సిరిసిల్లకు విజిటింగ్ టూరిస్ట్

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు


2లో

## మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా ముషాయిరా
- వేగంగా రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 18:** రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా భివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంద ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకోసం బడ్జె ట్‌లో భారీగా నిధుల ను కేటాయించామని, వాటికి సంబంధించిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో

మిగతా2లో...

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం

జూలై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 18:** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

● వేర్వేరు ప్రమాదాల్లో 8మంది మృతి ● మేడ్చెల్ వద్ద ప్రమాదంలో ముగ్గురు మృతి ● వరంగల్ రహదారి ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 18:** రాష్ట్రంలోని రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై మినీ ట్రక్కును లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఎస్సై బండి శ్రవణ్ మిగతా2లో...



## రామగుండం ఎరువులు మనకే కేటాయించాలి

కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళతాం

ఒక్క మొక్కజొన్న గింజకూడా కొనని కేంద్రం

రైతుబీమా పథకం కింద ఎల్ఐసికి బీమా మొత్తం చెల్లింపు

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 18:** రామగుండం ఎరువులు పొందేలా కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ప్రతి నెల రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని అన్నారని.. కానీ హామీ ఇచ్చిన మేరకు కేంద్రం యూరియా సరఫరా ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. ఢిల్లీకి వెళ్లి సరిపడా యూరియా

మిగతా2లో...

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

● నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ● కేంద్రప్రభుత్వం సంచలన ఆరోపణలు ● ఢిల్లీ హైకోర్టుకు నివేదిక సమర్పణ




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 18:** మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌పై కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను 'కొత్త డార్క్ వెబ్'గా పేర్కొన్న కేంద్రం.. ఇది నేరగాళ్లకు అడ్డగా మారిందని ఆరోపించింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, డ్రగ్ ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు ఈ యాప్ ను ఎక్కువగా వినియోగిస్తున్నారని దుయ్య బట్టింది. ఈ మేరకు దిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. నీట్ రీఎగ్జామ్ నేపథ్యంలో దేశంలో టెలిగ్రామ్ వినియోగంపై కేంద్రం ఇటీవల తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణలో భాగంగా కేంద్రం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షకు

మిగతా2లో...

# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే.. ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో



కాలుష్యం కంటే.. కల్వకుంట్ల వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని... హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా పేదల జోలికి వెళ్ళదని.. కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్ కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.

# మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

మైనార్టీల సంక్షేమం, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా పెద్ద ఎత్తున 'ముషాయిరా' (కవి సమ్మేళనాలు) నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వాహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను అన్ని రకాల ఆధునిక హంగులు, వసతులతో నిర్మిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై భట్టి విక్రమార్క స్పందిస్తూ... అసంపూర్తిగా మిగిలిపోయిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పనులు ఎక్కడా ఆగకుండా ఒక నిర్ణీత టైమ్ క్యాలెండర్‌ను రూపొందించుకుని, దాని ప్రకారమే పనులు పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, మిగిలిన 17 పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు మరియు వారిని ఆర్థికంగా నిలబెట్టడానికి రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా రూ. 50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులను క్రిస్టియన్ మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి తగిన ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి కేటాయిస్తామన్నారు. మైనార్టీ సంస్థలకు సంబంధించిన విలువైన వక్ఫ్ మరియు ఇతర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తగిన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, మైనార్టీల స్మశాన వాటికల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో స్మశాన వాటికల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను సేకరించి కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

# వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిధులను విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు.

# రామగుండం ఎరువులు మనకే కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతామని పేర్కొన్నారు. కేంద్రం ఎంఎస్పీ ప్రకటించి కొనుగోలు నుంచి తప్పుకుంటుందని మంత్రి తుమ్మల విమర్శించారు. ఒక్క గింజ మొక్కజొన్నని కూడా కేంద్రప్రభుత్వం ఎందుకు కొనలేదని నిలదీశారు. ఈ విషయాన్ని తెలంగాణ రైతాంగంపై కక్ష అనుకోవాలా అన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్తామని స్పష్టం చేశారు. తొలకరి వర్షానికే విత్తనాలు వేస్తే రైతులు నష్టపోతారని చెప్పారు. రెండుసార్లు వర్షం పడితేనే సరిపడా తడి వస్తుందని.. అన్నదాతలు ఈ విషయాన్ని గమనించా లని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇకపోతే రైతు మరణించిన సందర్భంలో వారి కుటుం బాలకు ఆర్థిక భరోసా కల్పించే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతతో అమలు చేస్తోందన్నారు. ఎల్ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందన్నారు. ర్ల÷తు బీమా పథకాన్ని నిలిపివేసినట్లు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మంత్రి తుమ్మల అన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిన దాఖలాలు లేవని, పథకాలను నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర గత ప్రభుత్వానిదే అని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యాంత్రీకరణ, సాయిల్ హెల్త్ టెస్ట్, సబ్సిడీపై విత్తనాలు వంటి పథకాలను నిలిపివేయడమే కాకుండా స్టేట్ వాటాను విడుదల చేయకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలను సైతం రైతులకు దూరం చేసిందని విమర్శించారు. మా ప్రభుత్వం అధికారం లోకి రాగానే గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ను ఎలాంటి బేషజాలకు పోకుండా అమలు చేయడమే కాకుండా.. గత ప్రభు త్వం ఆపేసిన పథకాలను పునరుద్ధరిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు.

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన కొన్ని ముఠాలు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ, తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది. ఈ సందర్భంగా క్రిమినల్ నెట్‌వర్క్‌లు, అతివాద ముఠాలు, సైబర్ నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేస్తున్న తీరును కేంద్రం అందులో వివరించింది. గోప్యతకు సంబంధించి టెలిగ్రామ్‌లో ఉన్న అధునాతన ఫీచర్లు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంది. ఇందులోని ప్రైవసీ సెట్టింగ్‌లతో యూజర్లు తమ టెలిగ్రామ్ ఐడీలు, ఫోన్ నంబర్లు వంటి గుర్తింపు వివరాలను దాచిపెట్టేందుకు వీలు లభిస్తోంది. ఇది కొత్త డార్క్ వెబ్‌గా మారింది. క్రిమినల్స్ డార్క్ వెబ్ లింక్‌లతో పరస్పరం అనుసంధానం చేసుకుంటున్నారు. దీంతో అధికారులు వారిని ట్రాక్ చేయలేక పోతున్నారని కేంద్రం తమ అఫిడవిట్‌లో ఆరోపించింది. ఇక, హింసాత్మక, తీవ్రవాదం, ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానెళ్లను ఉపయోగిస్తున్నారని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది.

# ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విచారించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్ గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువుగా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్నికల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్ లకు ఆధార్ కార్డును వినియోగిస్తున్నారని, ఇది ఆధార చట్టానికి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్ కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉడాయ్. అయినప్పటికీ, ఆధార్‌ను స్కూల్ అడ్మిషన్లు,ప్రాపర్టీ కొనుగోలు, బర్త్ ప్రూఫ్ రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం వయస్సు, పౌరసత్వం, నివాస ధృవీకరణ పత్రంగా ఉపయోగించడమే కాకుండా, కొత్త ఓటరు నమోదుకు, పుట్టిన తేదీకి, నివాస ధృవీకరణ పత్రంగా కూడా వాడుతున్నారు. ఈ విధంగా, చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్‌ను ఉపయోగించి వివిధ డాక్యుమెంట్లను పొందుతున్నారని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఎన్నికల పక్రియలలో ధృవీకరణ వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాలని, సంస్కరణలను పర్యవేక్షించేందుకు విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు.

# హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఇప్పటికే రాష్ట్రంలోని జనసైనికులు, వీరమహిళలు, నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి భారీగా జనసైనికులు తరలి వస్తారని నేతలు అంచనా వేస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో జనసేన కార్యకలాపాలకు ఈ నూతన కార్యాలయం కేంద్రంగా మారనుందనే ప్రచారం సాగుతోంది. ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు తర్వాత.. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, చేరికలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ చేస్తారని తెలుస్తోంది.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మీ పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు

**తొలి అక్షరం/కరీంనగర్,జూన్ 18:** ప్రాంతీయవాదాన్ని వేర్పాటువాదంతో పోల్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసు పెట్టలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కేసు పెట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణలో ఉందని విమర్శించారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని ప్రాధాన్యత లేని అంశంగా భావిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పలువురు నేతలు తెలంగాణ భావజాలంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమానికి అండగా నిలిచిన కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ప్రజల త్యాగాలను అవమాన పరిచినట్లేనని కవిత అన్నారు. ఇకపోతే మాజీమంత్రి కేటీఆర్‌పై కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ సిరిసిల్లాకు వీకెండ్‌లో వచ్చి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో కవిత పర్యటించి. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నల నడ్డి విరిస్తే కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. సిరిసిల్లలో సెస్ ఆగమాగం అయితే కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. రైతు డిస్కంలపై ఇప్పటి వరకు కేటీఆర్ ఎందుకు నోరెత్తలేదని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. రైతు డిస్కం కావాలో, వద్దో ఆయన ఎందుకు చెప్పలేదని నిలదీశారు. నేరెళ్లలో అక్రమ ఇసుక సంపాదన కోసం దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ధ్వజమెత్తారు. నేరెళ్ల బాధితులకు ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని చెప్పుకొచ్చారు. నేరెళ్ల ఇసుక బాధితుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా వచ్చి.. నేరెళ్ల బాధితుల ఓట్లతో బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యారని కవిత పేర్కొన్నారు.

# నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలంలో కిరాణా దుకాణం నిర్వహించే జాట్ రోహిత్, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లికి చెందిన మధు.. టాటా ఏస్ మినీ ట్రక్కులో హైదరాబాద్ నుంచి కిరాణా సామగ్రి తీసుకొస్తుండగా.. తెల్లవారుజామున జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల సమీపంలోకి రాగానే ట్రక్కు టైరు పంక్చర్ అయింది. అదే దారిలో వెళ్తున్న లారీని ఆపి జాకీ తీసుకున్నారు. లారీ క్లీనర్ రాజేందర్, ట్రక్కు డ్రైవర్ మధు, కిరాణా దుకాణ యజమాని రోహిత్.. పంక్చర్ అయిన టైరును మారుస్తున్న క్రమంలో వెనుక నుంచి మరో లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు జనగామ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పరిధిలోని తుర్కపల్లి-మురహరిపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అతి వేగంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందిన వెంటనే మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కారులో నుంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదంతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నించారు. వికారాబాద్‌జిల్లా పరిగి మండలం చిగురాల్‌పల్లి వద్ద బైక్‌ను టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో మోమిన్‌కలాన్‌కు చెందిన జావీద్‌పాషా (30) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో ముగ్గురు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న కారు, డీసీఎం వ్యాన్ సిరిసిల్ల బైపాస్‌పై ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న అభిషేక్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ముగ్గురు గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న వారిది జగిత్యాలగా తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తాం





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 18:** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని పలు గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల మృతి చెందారు. గుర్తురు గ్రామానికి చెందిన జడల నవీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి,జక్కా ఇంద్రసేనారెడ్డిలు గురువారం బాధిత కుటుంబాలను సందర్శించి వెంకట్ రెడ్డి,నవీన్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం రెండు బాధిత కుటుంబ సభ్యులకు రూ.6 వేలు,50 కేజీల బియ్యం అందజేశారు.మడిపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మహంకాళి సంపత్ ఇటీవల అనారోగ్య సమస్యతో చికిత్స పొందడంతో ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిల సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.పేదలను ప్రతి ఒక్కరు ఆదుకోవాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం తరఫున అందే సంక్షేమ పథకాలు సకాలంలో అందించే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తురు గ్రామ సర్పంచ్ ఇసంపల్లి కవిత బాలకృష్ణ,మాజీ సర్పంచ్ రవీంద్ర చారి,మడిపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి,రావుల శ్రీనివాస్ రెడ్డి,జక్క యాకుబ్ రెడ్డి,పోరెడ్డి ఆగి రెడ్డి, ఉమగాని శీను, ఉప్పలయ్య, అశోక్, కుమార్, ఈశ్వర్,ఎమ్మార్పీఎస్ వెంకన్న, చిరబోయిన రవి యాదవ్,యర్రం రాజు యాదవ్,మహంకాళి మోహన్, మహంకాళి మురళి,గిద్దె రవి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 18:** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ సూచించారు. గురువారం తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ అధ్యక్షతన సీజనల్ వ్యాధుల పట్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో పరిశుభ్రతను కాపాడుకోవడం ద్వారా డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు. తడి చెత్తను పచ్చ బుట్టలో, పొడి చెత్తను నీలం బుట్టలో వేయడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సులభతరం అవుతుందని చెప్పారు. చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఆరోగ్యకరమైన సమాజం కోసం అందరూ పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్మన్ పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, మెడికల్ ఆఫీసర్ డా॥ ప్రియాంక, ఏ.యన్.యం.లు, ఆశావర్కర్లు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# బాలికల విద్య మనందరి బాధ్యత: జిఈసిఓ యద్దనపూడి గాయత్రి





**తొలి అక్షరం/పెదవంగర జూన్ 18:** బాలికల విద్య మనందరి బాధ్యతని మహబూబాబాద్ జిఇసిఓ యద్దనపూడి గాయత్రి, పెదవంగర ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఎస్ఓ జి స్రవంతి అధ్యక్షతన బడిబాట లో భాగంగా గురువారం సమగ్ర విద్యా దినోత్సవం ఇంక్లూసివ్ విద్య కార్యక్రమం జరిగింది. తొలుత సరస్వతీ దేవి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసిన అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర విద్యార్థి దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు కూడా నమోదు చేయించాలని వారికి కూడా అందరితో సమానంగా విద్య అందేలా చూడవలసిన భాధ్యత మనపై ఉందని, అదే ఇంక్లూసివ్ విద్య ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రతీ చిన్నారికి నాణ్యమైన విద్యతో పాటు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కస్తూర్బా బాలికల విద్యాలయం లో ప్రభుత్వం ఇంటిని మైమరపించే విధంగా సకల సౌకర్యాలు, అర్హత అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాభోదన కల్పిస్తోందని వాటిని సద్వినియోగపర్చుకుని విద్యార్థినులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు విద్యార్థినులకు సూచించారు. పాఠశాలలో ప్రత్యేక కె స్టడీగా తీసుకొని క్రానిక్ స్టేజిలో కూడా విద్యార్థిని అలేఖ్య లో మనోధైర్యం కల్పించి పదో తరగతిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని గురించి ఎస్ఓ స్రవంతి వివరించారు, జి ఈ సీ ఓ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థిని మనోధైర్యంతో ముందుకు సాగాలని, ఎటువంటి సమస్యలు వచ్చినా ఎదుర్కొనేలా విద్యార్థినుల్లో ధైర్యం పెంపొందాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు స్వాగత నృత్యంతో పలువురుని అలరించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ టి లు సైదమ్మ, కళ్యాణి, సరిత, పి కళ్యాణి సత్యవతి, కవిత, విజయలక్ష్మి, మమత, హరిత తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి: తహసిల్దార్ వినోద్ కుమార్



**తొలి అక్షరం/పెదవంగర జూన్ 18:** గ్రామాల్లో బిఎల్వోలు చేపట్టే ఓటర్ సర్వేను ఎలాంటి తప్పులకు స్థానం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తహసిల్దార్ బి వినోద్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బిఎల్ఓ లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి సర్వే కిట్లను అందించారు. ఈనెల 25 నుండి గ్రామాల్లో ఓటర్ సర్వేను క్షేత్రస్థాయిలో బిఎల్వోలు ఎలాంటి తప్పులకు స్థానం లేకుండా నిబంధనల ప్రకారం సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, జి పి ఓ లు బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు

# నెక్కొండ మండల ఎస్సీ సెల్ నూతన కమిటీ ఎన్నిక

- నూతన అధ్యక్షుడిగా పోలిశెట్టి భాను ప్రకాష్



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సిలువేరు శ్రీనివాస్ సూచనలతో నెక్కొండలోని ఆర్ & బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నెక్కొండ మండల ఎస్సీ సెల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. **నూతన కమిటీ అధ్యక్షుడు:** పోలిశెట్టి భాను ప్రకాష్ **వర్కింగ్ ప్రెసిడెంట్:** పొనకంటి స్వామి **ఉపాధ్యక్షులు:** ఉసిలపాటి సురేష్‌మాదారపు మహేందర్**ప్రధాన కార్యదర్శులు:** బిర్రు కమల్ హాసన్‌కొమ్ము దయాకర్ **కోశాధికారి:**అల్వాల మహేందర్**ప్రచార కార్యదర్శులు:**సంకినేని ఈశ్వర్‌చెరుకు కళ్యాణ్‌లింగాల మహేష్**కార్యదర్శులు:** మచ్చ సాంబరాజుజన్ను నరసయ్యపోనకంటి బుచ్చి రాములుకొంగర శీను**కార్యవర్గ సభ్యులు:**ఈదునూరి క్రాంతి, జిల్లా నవీన్, కంకణాల అజయ్, ఓర్రె బాబు, ప్రవీణ్ రాజ్, నల్లగొండ సాంబరాజు, మహంకాళి బాబు, చెడిపాక రమేష్, మోతె అఖిల్, డెక్క యాకయ్య, రమేష్ రాజు తదితరులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలిశెట్టి భాను ప్రకాష్ మాట్లాడుతూ, తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి, జిల్లా మరియు మండల కాంగ్రెస్ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఎస్సీ నాయకులను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రావుల మహిపాల్, రావుల తిరుపతి, సింగం అరుణ్, ఈదునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 18:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మైనేని సుబ్బారావు మనవరాలు ఆధ్య నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి , ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, నెక్కొండ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ జడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్,మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ నబి,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,మండల నాయకులు కట్కూరి నరేందర్ రెడ్డి,బొల్లెబోయిన వీరస్వామి,వాగ్య నాయక్,ఈదునూరి వెంకన్న,మండల సోషల్ మీడియా కోర్డినేటర్ మాతంగి రాజు,సాయిరెడ్డి పల్లి మాజీ ఉప సర్పంచ్ ముద్దం శ్రీనివాస్,పార్టీ అధ్యక్షులు సందీప్,సిరిపోతుల సురేష్,బక్కి శివ,బోనాల హరీష్,అభి యాదవ్,తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# అనాథ పిల్లల కుటుంబాలకు అండగా బిర్రు వెంకన్న

- రూ. 20 వేల రుపాయల నగదు,క్వింటా బియ్యం అందజేత.
- భవిష్యత్తులో వీరికి అండగా ఉంటా



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పెద్ద కొర్పోల్ గ్రామంలో విషాద సంఘటన, సమాజంలో మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపిస్తూ.తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన రెండు కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ మానుకోట జిల్లా నాయకులు బిర్రు వెంకన్న అండగా నిలిచారు. పెద్ద కొర్పోల్ గ్రామానికి చెందిన మామిడి రూపా– కృష్ణా దంపతులు గత కొన్ని నెలల క్రితమే మృతి చెందారు.వారి మృతితో దంపతుల పిల్లలు ప్రవీణ్ తేజ్,నైపుణ్య ఒక్కసారిగా అనాథలయ్యారు. అలాగే అదే గ్రామానికి చెందిన తక్కళపల్లి ఏలీయా మమతా దంపతులు వీరు కూడా మృతి చెందడంతో వారి పిల్లలు జెస్సీ, వర్షిత లు అనాథలయ్యారు.దీంతో రెండు కుటుంబాలలో అంధకారం నెలకొంది. సదరు బాధిత కుటుంబాల దీనస్థితిని తెలుసుకున్న బిర్రు వెంకన్న తక్షణ సహాయంగా ముందుకు వచ్చారు.బాధిత కుటుంబాలను స్వయంగా పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆ రెండు కుటుంబాల జీవనోపాధి కోసం రూ. 20,000 నగదుతో పాటు క్వింటా బియ్యాన్ని అందజేశారు.“తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను ఆదుకోవడం మనందరి బాధ్యత. నా వంతుగా ఈ చిన్న సహాయం చేశాను. భవిష్యత్తులోనూ వీరికి ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటాను,“ అని హామీ ఇచ్చారు.ఆపద కాలంలో తమకు ఆసరాగా నిలిచిన బిర్రు వెంకన్నకు బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వీరి వెంట పెద్ద కొర్పోల్ గ్రామ వార్డు సభ్యులు బొడ్డుపల్లి యాదగిరి, గంట అజయ్, కట్ల రాజు, మట్టె వెంకటయ్య, మహేందర్, వాంకుడోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలికి ఇంటిపై కూలిన చెట్టు...







**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 18:** బుధవారం రాత్రి వీచిన ఈదురుగాలికి మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న గంజి సుగుణమ్మ ఇంటిపై చెట్టు కూలడంతో ఇంటి పైకప్పు రేకులు పగిలి ఇంటి లోపలికి కొమ్మలు పడిపోయాయి. ఆ సమయంలో ఇంట్లో కుటుంబ సభ్యులు భోజనం చేస్తుండగా ఇంటి పైకప్పు సిమెంట్ రేకులు, చెట్టుకొమ్మలు ఒక్కసారిగా పడడంతో కుటుంబ సభ్యులు భయాందోళన గురయ్యారు ఒక చిన్న అమ్మాయికి తప్ప ఎవరికీ గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంటి పైకప్పు ధ్వంసం అయినందున ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఇంటి యజమానురాలు గంజి సుగుణమ్మ ప్రభుత్వాన్ని కోరారు.

# మహ్మద్ ఖాజా మియా గారి పార్థివదేహానికి శ్రద్ధాంజలి


**- ఘటించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి భక్కి అశోక్**




**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 18:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన మహ్మద్ ఖాజా మియా పార్థివాదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి చల్లా పాపి రెడ్డి వార్డ్ సభ్యులు మహ్మద్ అమీర్ మౌటం మౌనిక- కృష్ణశీ రాజు మాజీ ఎంపీటీసీ ఇదునూరి ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు బూర్గు నరేష్ సింగం అరుణ్ బాల్నే ప్రశాంత్ కక్కెర్ల రమేష్ కాలనీ వాసులు తదితరులు పార్థివాదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# క్రషర్ దందాకు బలి అవుతున్న ఆర్అండ్‌బీ రోడ్డు


**● ప్రజల ప్రాణాలతో చెలగాటం... పట్టించుకోని క్రషర్ యజమానులు, నిద్రావస్థలో అధికారులు ● ప్రజల ప్రాణాల కంటే క్రషర్ లాభాలే ముఖ్యమా..? చోటా రెడ్డి కనుసైగల్లో అధికార యంత్రాంగం ● రోడ్డు ధ్వంసంపై అధికారులు స్పందించే రోజెప్పుడు..?**




**తొలి అక్షరం/ఖమ్మం జూన్ 18:** తల్లాడ మండలం, నరసింహారావుపేట గ్రామ శివారులో ప్రజల రాకపోకలకు కీలకమైన ఖమ్మం నుండి కొత్తగూడెం ప్రధాన ఆర్అండ్‌బీ రోడ్డు పై నుండి క్రషర్‌కు వెళ్లే భారీ వాహనాల రాకపోకలతో పూర్తిగా దెబ్బతింటున్నా సంబంధిత అధికారులు, క్రషర్ యజమానులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రషర్‌కు నిత్యం వందల సంఖ్యలో రాళ్లు, కంకర, డస్ట్ తరలించే భారీ లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు ఈ రహదారిపై ప్రయాణిస్తున్నాయి. వాటి కారణంగా రోడ్డు పక్కలు పూర్తిగా ధ్వంసమై బురదమయంగా మారాయి. రహదారిపై నీరు నిల్వ ఉండటంతో గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పక్కన పేరుకుపోయిన మట్టి, కంకర, బురద కారణంగా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటున్నారు. కోట్ల రూపాయల్లో వ్యాపారం చేస్తున్న క్రషర్ యజమానులు రహదారి నిర్వహణ, శుభ్రతపై కనీస బాధ్యత కూడా తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రహదారి ధ్వంసమవుతున్నా ఆర్అండ్‌బీ శాఖ, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. **"ప్రమాదం జరిగాక స్పందిస్తారా..? లేక ముందుగానే చర్యలు తీసుకుంటారా..?"** అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే రహదారిని మరమ్మతు చేయడంతో పాటు క్రషర్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రాణాలను కాపాడిన విజయవంతమైన హై-రిస్క్ సర్జరీ

**- కడుపులో నుంచి 8 కిలోల గడ్డ తొలగింపు**

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 18:** మహబూబాబాద్ జిల్లాకు చెందిన భాగ్యలక్ష్మి (45 సంవత్సరాలు) చాలా కాలంగా తీవ్రమైన కడుపు నొప్పి అసౌకర్యంతో బాధపడుతున్నారు. వివిధ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించగా, కడుపులో భారీ గడ్డ ఉందని గుర్తించారు. మరిన్ని స్కానింగ్‌లు, రక్త పరీక్షలు చేసిన తరువాత అది క్యాన్సర్ గడ్డ అయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు.కొన్ని పెద్ద ఆసుపత్రుల్లో సంప్రదించగా, ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సకు 5 నుండి 7 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలియజేశారు. ఆ సమయంలో మహబూబాబాద్ ప్రజల సూచన మేరకు వారు డా. నాగేశ్వర్ నాయక్ ఎం.స్ ని సంప్రదించారు.రోగి పరిస్థితిని పూర్తిగా పరిశీలించిన డా. నాగేశ్వర్ నాయక్ శస్త్రచికిత్స ద్వారా సమస్యను పరిష్కరించవచ్చని ధైర్యం చెప్పారు. అనంతరం నవోదయ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో సుమారు 3 గంటల పాటు అత్యంత క్లిష్టమైన హై-రిస్క్ సర్జరీ నిర్వహించి, రోగి కడుపులో ఉన్న సుమారు 7 నుండి 8 కిలోల భారీ గడ్డను విజయవంతంగా తొలగించారు.ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో సహకరించినడా. నాగేశ్వర్ నాయక్ డా. హరీష్ డా. రాజశేఖర్ మరియు నవోదయ హాస్పిటల్ మొత్తం వైద్య సిబ్బందికి రోగి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.మా లక్ష్యం"కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటు ఖర్చుతో ప్రజలకు అందించడం"డాక్టర్ కేఎన్ఆర్ నవోదయ హాస్పిటల్‌నెప్రూ సెంటర్, మహబూబాబాద్ సెల్. 9849257790"రోగి ఆరోగ్యమే మా బాధ్యత మీ నమ్మకమే మా బలం."

# నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే వేముల వీరేశంకి వినతిపత్రం

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 18:** చేనేత వస్త్రాల ఉత్పత్తి కేంద్రంగా గుర్తింపు పొందిన సిరిపురం గ్రామంలో రంగులు, రసాయనాల మిశ్రమ నీటిని శుద్ధి చేసే ప్లాంట్ వరకు గ్రామానికి సంబంధించిన మురుగునీరు మొత్తం చేరే విధంగా మెయిన్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి నిధులు కేటాయించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా, మాజీ ఉప సర్పంచ్ పున్న వెంకటేశం తో కలిసి నకిరేకల్ శాసనసభ్యులు, తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశం కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా రాపోలు నరసింహా మాట్లాడుతూ, భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా రంగులు, రసాయనాలకు సంబంధించిన నీటిని శుద్ధి చేసే "వికేంద్రీకృత ఎఫ్లువెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ సిరిపురంలో ఏర్పాటు చేయడం గ్రామానికి గర్వకారణమని అన్నారుడ. ఇట్టి విషయంలో డి ఎస్ టి , సి ఎస్ ఐ ఆర్, ఐ ఐ సి టి శాఖల వారికి కృతజ్ఞతలు తెలిపారుడ.అయితే ప్రస్తుతం గ్రామంలోని సుమారు 30 శాతం మురుగునీరు మాత్రమే ప్లాంట్‌కు చేరుతోందని, మిగిలిన 70 శాతం నీరు మెయిన్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్లాంట్‌కు చేరడం లేదని వివరించారుడ..గ్రామం మొత్తం పరిధిలో సమగ్ర మెయిన్ డ్రైనేజీ వ్యవస్థను విస్తరించి, ప్రతి ఇంటి నుంచి వచ్చే మురుగునీరు శుద్ధి కేంద్రానికి చేరేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారుడ. ఈ విషయమై భారత ప్రభుత్వం, విజ్ఞాన మరియు సాంకేతిక శాఖ ఫైల్ నెం. డీస్ టీ/సి ఈ ఎస్ టి/2026/6ప్రెజెంటేషన్ /ఎం ఐ ఎస్ తేదీ: 03 జూన్ 2026 ద్వారా తమ అభిప్రాయాన్ని తెలియజేసినట్లు పేర్కొన్నారు.ఈ అంశాన్ని నకిరేకల్ శాసనసభ్యులు, తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి గ్రామ అవసరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, గ్రామం మొత్తం మెయిన్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన సహకారం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రాపోలు నరసింహా తెలిపారు.



# ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 18:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన జిల్లా శ్రీకాంత్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో (చిన్న వయసులో) మరణించగా వారి మృతదేహానికి పూలమాల నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారాల నిమిత్తం 5000/-(ఐదు వేయిల రూపాయలు)ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

# పడమటి గూడెంలో మెడికేర్ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం

**● సేవా దృక్పథం బాలవికాస ముందడుగు**
**● ఆరోగ్యమే మహాభాగ్యం: డా.కోట నరేష్**



**తొలిఅక్షరం/నర్సింహులపేట జూన్ 18:** నర్సింహుల పేట మండలంలోని పడమటి గూడెం గ్రామపంచాయతీలో పడమటి గూడెం గ్రామ ప్రజలకు బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉన్న మెడికేర్ ఆసుపత్రి డాక్టర్ కోట నరేష్ సిబ్బందితో కలిసి సుమారు 400 మంది ప్రజలకు వైద్యానికి సంబంధించిన సలహాలు సూచనలు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహనపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య అధ్యక్షతన గ్రామ ప్రజలకు సమావేశం నిర్వహించి అవగాహన పరిచారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆరోగ్యంగా ఉన్నవారు మాత్రమే నిలకడగా ఉంటారని మత్తు పానీయాలు మద్యం సేవించకూడదని కుటుంబ విషయాలు మరియు ఇతర విషయాలలో జాగ్రత్తలు వహిస్తూ ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉండేవిధంగా ఉంటే ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని వారు తెలిపారు. ప్రజలకు సేవ చేసే అందుకే వైద్య వృత్తిని ఎంచుకున్నామని తొర్రూర్ పట్టణ కేంద్రంలో అందరికీ అందుబాటులో ఉంటూ అందరికీ సాయం చేస్తామని వారి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సర్పంచ్ వైద్య సిబ్బందిని తీసుకువచ్చి అందరి మంచి చెడులు ఆలోచించినందుకు వారిని కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ సుకన్య బలవికాస మహిళ సంఘం సభ్యులు శ్రీలత నాగలక్ష్మి చాంద్వి పద్మ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ ఆసుపత్రి యజమాన్యం నర్కుటి రాము, కార్యదర్శి నాగార్జున ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి వార్డు సభ్యులు యాకయ్య సుజాత ఆసియా బేగం యాకన్న వెంకటమ్మ స్వామి నాయక్ జక్కి లత మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబవుతున్న అమరవీరుల స్థూపం..

**- పనులను పరిశీలించిన షాద్‌నగర్ జేఏసీ నేతలు**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 18:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారకార్థం షాద్‌నగర్ మండల పరిషత్ ఆవరణలో నిర్మిస్తున్న అమరవీరుల స్థూపం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. షాద్‌నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ స్థూప నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం జేఏసీ నాయకులు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. **త్వరలోనే ఆవిష్కరణ తేదీ ప్రకటన** ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మూలే జనార్ధన్ మాట్లాడుతూ.. తొలి, మలిదశ ఉద్యమాల్లో అమరులైన వీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి గుర్తుగా ఈ స్థూపాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అతి త్వరలోనే ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల సమక్షంలో ప్రారంభోత్సవ తేదీని అధికారికంగా వెల్లడిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మూలే జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, జేఏసీ కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్, రాష్ట్ర పంచాయతీరాజ్ జనరల్ సెక్రెటరీ బాదేపల్లి సిద్ధార్థ, టీఎన్జీవో అధ్యక్షుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎంపీడీవోను కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్

**తొలిఅక్షరం/నర్సింహులపేట జూన్ 18 :** నర్సింహులపేట మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన రాంప్రసాద్‌ను గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య, ఉప సర్పంచ్ కాస యాకయ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలుకు కృషి చేయాలని కోరారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.నూతన బాధ్యతల్లో రాంప్రసాద్ విజయవంతంగా పనిచేసి మండల ప్రగతికి తోడ్పాటునందించాలని ఆకాంక్షించారు.



# విద్యారంగాన్ని నిర్వీర్యం చేయాలని కంకణం కట్టుకున్న రేవంత్ రెడ్డి

**30 నెలలుగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వని ఏకైక దివాలకోరు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఇప్పటి వరకు ఒక్క యూనివర్సిటీలో కూడా రిక్రూట్మెంట్ లు లేవు**

**రాకేష్ రెడ్డి ఈ క్లాసెస్ యాప్ AI యుగంలో ఒక అద్భుతమైన ఆవిష్కరణ**

**సమస్యలు తెలిసిన,పరిష్కారం చూపే సామర్థ్యం ఉన్న నాయకుడు**

**రాకేష్ రెడ్డికి అందరూ అండగా నిలవాలి: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**









**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థి,నిరుద్యోగులను ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి చే ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత రాకేష్ రెడ్డి ఈ క్లాసెస్ యాప్ ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే,గండ్ర రమణా రెడ్డి చేతుల మీదుగా హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్,ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రొఫెసర్ తిరునహరి శేషు,ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సుకుమార్, ప్రముఖ న్యూరో వైద్యులు నవీన్ లు ఉన్నారు.ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని శాఖల్లో కలిపి 1 లక్షా 67 వేల ఉద్యోగాలు ప్రత్యక్షంగా ఇవ్వడం జరిగింది.పరోక్షంగా ప్రయివేటు రంగంలో స్వాతంత్ర్య భారత దేశంలో ఎన్నడూ,ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగ కల్పన జరిగింది.ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఉన్న ప్రయివేటు కంపెనీలు తరలి వెళ్లే పరిస్థితి వచ్చి ఎక్కడా ఉద్యోగ కల్పన జరగడకపోవడం దుర్మార్గం.ప్రతీ రెండేళ్లకోసారి పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేసుకోవడం బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక అనవాయితీగా ఉండేది. కానీ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 నెలల కావొస్తున్నా ఒక్క పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదు.విద్యారంగాన్ని సైతం నిర్వీర్యం చేసే కుట్ర సాగుతుంది.ఇప్పటి వరకు ఏ ఒక్క యూనివర్సిటీలో కూడా అధ్యాపక పోస్ట్ లు భర్తీ చేయడం లేదు.ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు,జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి అని నోటికొచ్చిన హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ప్లేట్ పిరాయించారనిఅన్నారు.మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటది.గత పదేళ్ల పాలనలో నీళ్లు,నిధులు సంపూర్ణంగా ఒక రేవు చేసుకోవడం జరిగింది.నియామకాలు చేసినప్పటికీ చెప్పుకోవడంలో విఫలం అవ్వడం జరిగింది.ఈ సారి మళ్ళీ మన కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే నియామకాలు యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పన పై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుంది.ఉన్నత విద్యావంతుడు నిరుద్యోగ యువత సమస్యలు నిత్యం వారు పడే కష్టాలు చూసే వ్యక్తి కాబట్టి మీ అందరి కోసం రాకేష్ రెడ్డి ఈ క్లాసెస్ యాప్ ను రూపొందించిన ఉచితంగా మీకు అందించడం నిజంగా అభినందనీయం. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ...ఒక్క ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి ఆకరికి మూడేళ్ల తర్వాత ఒక 5 వేలు ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని,అదే జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించడం జరిగింది.కేవలం నిరుద్యోగ యువత పక్షాన ప్రశ్నించడమే కాకుండా వారి ప్రిపరేషన్ లో తోడుగా నిలపడాలన్న ఉద్దేశంతో తోనే రాకేష్ రెడ్డి ఈ క్లాసెస్ యాప్ ను రూపొందించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమకు మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు వస్తాయేమో అని నమ్మి కోచింగ్ సెంటర్లకు వెళ్ళి మూడేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ రాకపోవడం తో కోచింగ్ సెంటర్ల ఫీజులు,హాస్టల్ ఫీజులు,రూమ్ రెంట్ లు కట్టలేక ఆర్థికంగా చితికిపోయి ఉద్యోగ నోటిఫికేషన్ లు రావని ఆశ కోల్పోయి,హైదరాబాద్ అశోక్ నగర్,దిల్సుఖ్ నగర్,అశోక్ నగర్ వదిలి గ్రామాల్లోకి తరలి యువత కోసమే ఈ ఉచిత యాప్ ను రూపొందించడం జరిగిందని అన్నారు.అందరూ ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్ లో మీకు అన్ని రకాలుగా బీ ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణా రెడ్డి మాట్లాడుతూ...10 ఏళ్లు అధికారానికి దూరమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ అధికారం పోతుందేమో అన్న భయంతో నిరుద్యోగ యువతకు హామీలు ఇచ్చింది తప్ప బాధ్యత తో ఇవ్వలేదని అన్నాడు.రెండేళ్లకోసారి నోటిఫికేషన్ లు ఇస్తూ ప్రతీ డిపార్ట్మెంట్ లో ఖాళీలను భర్తీ చేస్తున్నప్పటికీ కొందరి దుష్ట శక్తుల కారణంగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పోగొట్టుకోవడం జరిగింది.మూడేళ్లు కావొస్తున్నా కాంగ్రెస్ సర్కార్ నోటిఫికేషన్ లు ఇవ్వకపోవడంతో ఇప్పుడు నిరుద్యోగ యువత మళ్ళీ కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారన్నారు.రాకేష్ రెడ్డి లాంటి యువ నాయకుడు ఇలాంటి వినూతమైన కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్ళడం హర్షణీయం గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి చెందినప్పటికీ మొక్కవోని సంకల్పంతో మూడు ఉమ్మడి జిల్లాకు తిరగడం గొప్ప అంశం కాబట్టి దీన్ని గమనించాలని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకత్వానికి విద్యార్థులు,నిరుద్యోగ యువత పట్ల ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు.బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...రాకేష్ రెడ్డి గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ మొక్కవోని సంకల్పంతో విద్యార్థి,నిరుద్యగ యువతకు అండగా నిలుస్తున్నారు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండతో నిరుద్యోగుల పక్షాన జీవో 46, 29 రద్దు కోసం సుప్రీం కోర్టు వరకు వెళ్లి పోరాడుతున్నారని అన్నారు.టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ...ఉద్యోగుల సమస్యలపై,నిరుద్యోగ యువత సమస్యలపై సంపూర్ణమైన అవగాహన,పట్టు ఉన్న నేత రాకేష్ రెడ్డి,పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇదే స్థానంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు అనేక సమస్యలు పరిష్కారం చేశారు.కాబట్టి ప్రస్తుతం అందరికి అందుబాటులో ఉంటున్న ఏనుగుల రాకేష్ రెడ్డి కి మా సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రొఫెసర్ తిర్నారి శేషు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 నెలల కావొస్తున్నా ఆశించిన స్థాయిలో నోటిఫికేషన్ లు ఇవ్వకపోవడం దుర్మార్గం. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసిన మాలాంటి వాళ్లకు ఇలాంటి వాళ్ళను ముఖ్యమంత్రులను చేయటానికా అన్న ఆవేదన కలుగుతుందన్నారు.

ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సుకుమార్ మాట్లాడుతూ... పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సూచనల మెరకు విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు అన్ని రకాలుగా అండగా నిలుస్తున్న రాకేష్ రెడ్డి కి మా సంపూర్ణ మద్దతు ఉంటుంది.సేవా దృక్పథంతో,కల్మషం లేని రాకేష్ రెడ్డి లాంటి నాయకత్వం మన ఓరుగల్లుకు అవసరం అన్నారు.ప్రముఖ న్యూరో వైద్యులు నవీన్ మాట్లాడుతూ... సమాజంలో అన్ని వర్గాల సమస్యల పట్ల సంపూర్ణ అవగాహనతో ఉన్న రాకేష్ రెడ్డి విద్యార్థులకు అండగా నిలవడానికి రాకేష్ రెడ్డి ఈ క్లాసెస్ యాప్ ను అందుబాటులోకి తేవడం స్ఫూర్తిదాయకం,మేము సైతం వారికి ఈ కార్యక్రమంలో మా సహకారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని అన్నారు.

---

## విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్

# దోపిడీని అరికట్టాలి: ఏఐఎస్ఎఫ్

**ఫీజుల దోపిడీ,పాఠ్యపుస్తకాలు-షూ-టై-బెల్ట్ దందాపై చర్యలు తీసుకోవాలి**

**ఓపి,షిఫ్టింగ్,గుర్తింపు లేని విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరపాలి**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** అనుమతి లేకుండా జిల్లా కేంద్రంలో నడిపిస్తున్న ప్రశాంత్ నగర్,శ్రీ చైతన్య ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలి.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ వెంటనే స్పందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషాబోయిన సంతోష్ మాట్లాడుతూ, విద్య అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, విద్యను సామాజిక బాధ్యతగా అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు నేడు కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుకూల విధానాలు అవలంబించడం వల్ల విద్య పూర్తిగా వ్యాపారంగా మారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.హనుమకొండ జిల్లాలోని కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు, ముఖ్యంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించి ఓపి, షిఫ్టింగ్ అనుమతులు, గుర్తింపు తదితర అంశాలపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి స్నేహ నగర్, ప్రశాంత్ నగర్ బ్రాంచులకు ఎట్లాంటి అనుమతి స్పష్టంగా లేదు, విద్యా అధికారులు వెంటనే విచారణకు ఆదేశించాలని పూర్తిస్థాయి న్యాయవిచారణ చేసి వెంటనే స్నేహ నగర్, ప్రశాంత్ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలను సీజ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.శ్రీ చైతన్య పాఠశాలలో విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు షూట్, బెల్టు, ఉన్న ధరలకంటే రెండు రేట్లు మూడు రేట్లు పెంచి అమ్ముతూ తీవ్ర దూపిడికి పాల్పడుతున్నారని... వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారువేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, భద్రతతో ముడిపడిన విద్యాసంస్థలు అన్ని ప్రభుత్వ నిబంధనలను పాటిస్తున్నాయా లేదా అనే అంశంపై ప్రభుత్వం, సంబంధిత శాఖలు సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఇటీవల కాలంలో తమిళనాడులో విజయ్ ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ ఫీజుల నియంత్రణ చట్టంపై పటిష్టమైన నిర్ణయం తీసుకొని అమలు చేస్తున్నారు, కానీ తెలంగాణ రాష్ట్రంలో అసలు ఎందుకు లేదని విమర్శించారు.ఇటీవల కాలంలో విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం, ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలపై కేసులు పెట్టి ఉద్యమాలను ఆపలేరని,సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని సూచించారు.ప్రస్తుతం ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు.అడ్మిషన్ ఫీజులు,ట్యూషన్ ఫీజులు,ప్రత్యేక కార్యక్రమాల ఫీజులు,రవాణా ఛార్జీలు,హాస్టల్ ఫీజులు వంటి అనేక రూపాల్లో భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారని తెలిపారు.అంతేకాకుండా పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్, యూనిఫార్ములు,షూస్,టైలు,బెల్టులు తదితర వస్తువులను నిర్దిష్ట దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకువస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్నారని ఆరోపించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు,ఊట్కూరి ప్రణీత గౌడు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపతి వినయ్ లు మాట్లాడుతూ...విద్యాసంస్థలు విద్య బోధనకు పరిమితం కాకుండా వాణిజ్య కేంద్రాలుగా మారడం దురదృష్టకరమని పేర్కొంటూ,ఫీజుల దోపిడీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి విద్యాసంస్థ ఫీజు నిర్మాణాన్ని బహిరంగంగా ప్రకటించే విధానం తీసుకురావాలని,ఫీజుల పెంపుపై పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు.మరోవైపు ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు,హాస్టళ్లు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక విద్యాసంస్థల్లో తాగునీటి సౌకర్యం లేకపోవడం,మరుగుదొడ్లు దయనీయంగా ఉండటం,తరగతి గదులు సరిపోకపోవడం,ఖాళీ అధ్యాపక పోస్టులు భర్తీ కాకపోవడం,ల్యాబ్‌లు మరియు లైబ్రరీలు నిర్లక్ష్యానికి గురవడం,హాస్టళ్లలో కనీస వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రభుత్వం కార్పొరేట్ విద్యను ప్రోత్సహించే విధానాలను పక్కనపెట్టి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని,ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని కోరారు.విద్యార్థులందరికీ నాణ్యమైన,ఉచిత,సమాన విద్య అందించడమే ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.యూనివర్సిటీ కార్యదర్శి బుజ్జి జ్యోతి మాట్లాడుతూ...జూనియర్ కళాశాలల్లో విద్యార్థులపై పెరుగుతున్న అకాడమిక్ ఒత్తిడి ఆందోళనకరమని పేర్కొన్నారు అసలు అనుమకొండ జిల్లా కేంద్ర అకాడమీలకు ప్రభుత్వ నుండి ప్రత్యేకమైన పర్మిషన్ లేదని,ర్యాంకులు,మార్కుల పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని, క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు,వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత తగ్గిపోతోందని విమర్శించారు.విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఓపి,షిఫ్టింగ్,గుర్తింపు తదితర అనుమతులపై అన్ని విద్యాసంస్థల్లో సమగ్ర విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రశాంత్ నగర్,స్నేహ నగర్ అనుమతి లేని పాఠశాలలపై వెంటనే సీజ్ చేయాలి.ఫీజుల దోపిడీని అరికట్టి పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.పాఠ్యపుస్తకాలు, షూస్,టైలు,బెల్టులు, యూనిఫార్ముల పేరుతో జరుగుతున్న బలవంతపు వాణిజ్య దందాను నిలిపివేయాలి.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు,హాస్టళ్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి.ఖాళీ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.జూనియర్ కళాశాలల్లో విద్యార్థులపై అకాడమిక్ ఒత్తిడిని తగ్గించే చర్యలు చేపట్టాలి.విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను నిలిపివేసి సమాన విద్యా విధానాన్ని అమలు చేయాలి.విద్యార్థి నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఏఐఎస్ఎఫ్ ప్రధానంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత గౌడ్,భాష బోయిన సంతోష్,జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్,శ్రీపతి వినయ్,యూనివర్సిటీ కార్యదర్శి బొజ్జ జ్యోతి,జిల్లా సమితి సభ్యులు కందగట్ల అజయ్,మహేష్ చరణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ చేసిన సర్పంచ్





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 18:** ఫరూక్‌నగర్ మండలం, గిరాయగుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధ్యాపకురాలు అనూష మేడం ఆధ్వర్యంలో చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి పూలమాలలు సమర్పించారు. అనంతరం చిన్నారి విద్యార్థులతో సరస్వతీ దేవి ప్రార్థన చేయించి అక్షరాభ్యాసం నిర్వహించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, ఉపసర్పంచ్ రాజు, అధ్యాపకురాలు అనూష, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అర్చకులు యాదగిరి చారి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మమ్మ, వార్డు సభ్యులు రాణి పాండు, రాజు, మౌనిక రమేష్, పవన్ కుమార్, సరిత నరేష్ బాబు, సువర్ణ మురళి, సరిత కిషన్, యువకులు, మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ

**విలువలతో కూడిన విద్యతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**లాల్ పహాడ్ భాష్యం పబ్లిక్ స్కూల్ ప్రారంభం**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 18:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజక వర్గంలోని జిల్లేడు చౌదరిగూడెం మండలం లాల్ పహాడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భాష్యం పబ్లిక్ స్కూల్‌ను గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించి గ్రామీణ ప్రాంతాల నిరుపేద విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. **దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందిస్తూ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో విద్యను అభ్యసించేందుకు దేశ నలుమూలల నుంచి విద్యార్థులు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కేకే కృష్ణ, చలివేంద్రంపల్లి రాజు, సత్యనారాయణ రెడ్డి, ఆంజనేయులు, రజిత, సలీం, నాగేందర్, గోబ్రా నాయక్, యాదయ్య, బాలరాజ్, సర్పంచులు బోయ రామచంద్రయ్య, నీలయ్య, బందయ్య, జంగయ్య, నర్సింలు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి

- ప్రజాసేవ, శాంతిభద్రతలు, సైబర్ నేరాల నియంత్రణపై కీలక సూచనలు






**తొలి అక్షరం/కేశంపేట్, జూన్ 18:** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ గురువారం కేశంపేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతల నిర్వహణ, నేరాల నియంత్రణ చర్యలు, పరిశుభ్రత మరియు ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమైన కమిషనర్ ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామస్థాయిలో కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసి ప్రజలతో మరింత సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రతను పాటిస్తూ, పారదర్శకతతో కూడిన సమర్థవంతమైన పోలీసు సేవలను ప్రజలకు అందించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ డీసీపీ శిరీష, ఏసీపీ లక్ష్మీనారాయణ, కేశంపేట్ స్టేషన్ ఆఫీసర్ నరహరి మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వెలిజర్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి

# రూ.1.16 లక్షల విరాళం

- షాద్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి ఔదార్యం



**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 18:** ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో జరుగుతున్న పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులకు షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాండ్ర కాశీనాథ్ రెడ్డి రూ. 1,16,000 (ఒక లక్ష పదహారు వేల రూపాయలు) విరాళంగా ప్రకటించారు. ఈ విరాళాన్ని పోచమ్మ గుడి పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ కావాలి నర్సింహులు మరియు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తాండ్ర కాశీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయం అందించినట్లు తెలిపారు. పోచమ్మ తల్లి ఆలయం గ్రామ ప్రజల భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తాండ్ర కాశీనాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామాభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండే తాండ్ర కాశీనాథ్ రెడ్డి సేవలను వారు అభినందించారు. అలాగే ఆలయ నిర్మాణానికి దాతల సహాయ సహకారాలు అందేలా కృషి చేసిన పోచమ్మ గుడి పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ కావాలి నర్సింహులు సేవలను గ్రామస్థులు ప్రశంసిస్తూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# నర్సింహులపేటలో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

- 70 బస్తాలు స్వాధీనం నలుగురిపై కేసు నమోదు: ఎస్సై బానోత్ వెంకన్న

**తొలి అక్షరం/నర్సింహులపేట జూన్ 18:** నర్సింహులపేటమండలంలోని గోల్ బోడ్కతండా గ్రామ శివారు దన్ సింగ్ తండాలోని రేషన్ డీలరు నుంచి అక్రమంగా అశోక లేలాండ్ వాహనంలో తరలిస్తున్న 70 బస్తాల రేషన్ బియ్యాన్ని లోక్యతండా సమీపంలో పోలీసులు గురువారం పట్టుకున్నారు. రేషన్ డీలరు బాధావత్ ప్రమీలా భర్త శంకర్ నుంచి కొనుగోలు చేసి సన్నబియ్యం అశోక లేలాండ్ వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై బానోతు వెంకన్న గురువారం తెలిపారు. బియ్యం తరలిస్తున్న నకిరేకల్ చెందిన కాసం భద్రయ్య, డీసీఎం డ్రైవర్ గౌస్, డీసీఎం ఓనర్ భాస్కర్ రెడ్డి, రేషన్ డీలరు ప్రమీలా పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు చెప్పారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.




# షాద్ నగర్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా వారోత్సవాల బైక్ ర్యాలీ




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 18:** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా పతంజలి యోగా శిక్షణ కేంద్రాల వ్యవస్థాపక అధ్యక్షులు పి.శశిధర్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం షాద్‌నగర్‌లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన యోగా కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ముఖ్య కూడళ్లు, ప్రధాన వీధుల గుండా సాగింది. ర్యాలీలో పాల్గొన్న యోగా సాధకులు, యువత "ప్రతి ఒక్కరూ యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి" మరియు "యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా పతంజలి యోగా కేంద్రం అధ్యక్షులు పి. శశిధర్ మాట్లాడుతూ "మారుతున్న జీవనశైలిలో మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో అవసరం. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలి. జూన్ 21న నిర్వహించనున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను షాద్‌నగర్‌లో అత్యంత ఘనంగా నిర్వహించబోతున్నాం. ఈ వేడుకల్లో షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలు, యువత, మహిళలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో పతంజలి యోగా కేంద్రం నిర్వాహకులు, సీనియర్ యోగా సాధకులు, పట్టణ యువత మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్ ఎన్నిక





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 18:** షాద్‌నగర్‌లోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం మేనేజింగ్ కమిటీ ఎన్నికలు గురువారం నిర్వహించగా, సంఘం అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్ (క్యాసెట్ శ్రీను) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా గోవిందు యాదయ్య (నర్సప్పగూడ), ప్రధాన కార్యదర్శిగా ఎర్ర ఆంజనేయులు (ఎస్‌బి పల్లి), కోశాధికారిగా క్యామ నర్సిములు (షాద్‌నగర్) ఎన్నికయ్యారు. అలాగే డైరెక్టర్లుగా కొంగండ్ల పద్మమ్మ (కాకునూర్), గుండ్ల సిద్ధమ్మ (షాద్‌నగర్), గౌర వెంకటయ్య (వీర్లపల్లి), ఎమ్మె వెంకటయ్య (ఎస్‌బి పల్లి), ఎదిర జంగయ్య (బోదునంపల్లి)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చంద్రకుమార్ ప్రకటించారు. నూతన కమిటీ ఎన్నికల సందర్భంగా సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. నర్సిములు, గోవిందు, జంగిలి మల్లయ్య, గడ్డం సుధాకర్, రాజుల యాదయ్య, ఎమ్మె బాలరాజు, ఎమ్మె ధనవంతు, ఎర్ర రవి, పిప్పళ్ల జంగయ్య, ఎదిర వెంకటయ్య, టి. శ్రీనివాస్, క్యామ సురేష్, క్యామ శ్రీశైలం, గడ్డం వెంకటేష్, కేంద్యాల రాజేష్, క్యామ రమేష్, కేంద్యాల శేషు కుమార్ తదితర సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య


- లింగారెడ్డి గూడ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ - ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్
- లింగారెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 18:** గ్రామ పరిధిలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని దాదాపు 50 మంది విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన నోటు పుస్తకాలను గ్రామ సర్పంచ్ ఏం సి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ మరియు పాఠశాల సిబ్బంది చేతుల మీదుగా పంపిణీ చేశారు. సర్పంచ్, ఉప సర్పంచ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ లు పుస్తకాలను పంపిణీ చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ తదితర ఉపాధ్యాయులు ఉన్నారు. **చదువే అసలైన ఆస్తి** ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. **ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య** ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఉప సర్పంచ్ అశోక్ కొనియాడారు.



# వర్షంలోనూ వీడని కర్తవ్య దీక్ష






- నడిరోడ్డుపై నిలిచి 'హైడ్రా'ను నడిపించిన ట్రాఫిక్ డీసీపీ-1
- చిక్కోటి గార్డెన్స్ జలదిగ్బంధం
- స్వయంగా రంగంలోకి దిగి సిబ్బందిలో ధైర్యం నింపిన వైనం
- అధికారి అంటే ఇలా ఉండాలి..

వాహనదారుల జేజేలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూన్18:** నగరంలో గురువారం రాత్రి కురిసిన కుండపోత వర్షానికి బేగంపేట అంతా జలమయమైంది. ముఖ్యంగా చిక్కోటి గార్డెన్స్ ప్రధాన రహదారి మోకాళ్ళ లోతు నీటితో చెరువును తలపించింది.క్షణాల్లో వందలాది వాహనాలు నిలిచిపోయి, ప్రయాణికులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఏమాత్రం వెనకడుగు వేయకుండా, ట్రాఫిక్ డీసీపీ-1 చూపిన చొరవ, కర్తవ్య దీక్ష ప్రతి ఒక్కరినీ అబ్బురపరిచింది.

### కార్యాలయం వదిలి.. కదనరంగంలోకి:

సాధారణంగా ఇలాంటి విపత్కర సమయాల్లో ఉన్నతాధికారులు ఏసీ గదుల నుంచో, కంట్రోల్ రూమ్‌ల నుంచో వైర్‌లెస్ సెట్లలో ఆదేశాలు ఇవ్వడం చూస్తుంటాం.కానీ డీసీపీ మాత్రం అందుకు భిన్నంగా 'నిజమైన లీడర్'అనిపించుకున్నారు. సమాచారం అందిన వెంటనే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్వయంగా చిక్కోటి గార్డెన్స్ జంక్షన్‌కు చేరుకున్నారు.




కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, మోకాళ్ళ లోతు నీటిలోనే నడుచుకుంటూ వెళ్లి క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షించారు. డీసీపీ స్వయంగా వర్షంలో తడుస్తూ రోడ్డుపై నిలబడటం చూసి, అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బందిలో సరికొత్త ఉత్సాహం, ధైర్యం వచ్చాయి.

### డీసీపీ చాకచక్యం'హైడ్రా'తో కలిసి మెరుపు వేగంతో చర్యలు: సిబ్బందిని పరుగులు పెట్టించిన వైనం:

రహదారిపై నిలిచిన నీరు త్వరగా డ్రైనేజీ బావుల్లోకి వెళ్లేలా ప్రవాహానికి ఉన్న అడ్డంకులను యుద్ధప్రాతిపదికన తొలగించాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశిస్తూ, స్వయంగా పనులను పర్యవేక్షించారు.

### హైడ్రా బృందాలతో సమన్వయం:

నీటి నిల్వకు కారణమైన వ్యర్థాలను, ప్లాస్టిక్ కవర్లను తక్షణమే తొలగించేలా హైడ్రా విపత్తు నిర్వహణ బృందాన్ని రంగంలోకి దించి, వారితో కలిసి అద్భుతమైన సమన్వయంతో పని చేయించారు.

### ట్రాఫిక్ క్లియరెన్స్‌కు అత్యున్నత ప్రాధాన్యత:

ఒక్క వాహనదారుడు కూడా ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో అప్పటికప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను మళ్లిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

### ప్రశంసల జల్లు:

డీసీపీ అద్భుతమైన పర్యవేక్షణ, మెరుపు వేగంతో తీసుకున్న నిర్ణయాల వల్ల కొద్దిసేపట్లోనే చిక్కోటి గార్డెన్స్ వద్ద నీరంతా క్లియర్ అయి, ట్రాఫిక్ యథావిధిగా సాగింది. రాత్రి వేళ కురుస్తున్న భారీ వర్షంలో, నడిరోడ్డుపై నిలబడి ప్రజల ఇబ్బందులను తీర్చిన డీసీపీ నిబద్ధతను చూసి వాహనదారులు, స్థానిక ప్రజలు సామాజిక మాధ్యమాల వేదికగా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.అధికారి అంటే ఇలా ఉండాలి అంటూ కొనియాడుతున్నారు.




# వైభవ్ సూర్యవంశీకి బిసిసిఐ ఆఫర్

## - తల్లిదండ్రులతో ఇంగ్లడ్ పర్యటనకు అనుమతి

**ముంబై,జూన్ 18:** భారత క్రికెట్‌లో నయా సంచలనంగా ఎదుగుతున్న వైభవ్ సూర్యవంశీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలకు ఎంపికైన ఈ యువ బ్యాటర్‌తో పాటు అతడి తల్లిదండ్రులనూ అనుమంతించింది. వారి ప్రయాణ, వసతి ఖర్చులన్నింటినీ తామే భరిస్తామని బీసీసీఐ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ధ్రువీకరించారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే జాతీయ జట్టులో చోటు దక్కించుకున్న వైభవ్.. సీనియర్ ఆటగాళ్ల మధ్య సౌకర్యంగా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామ న్నారు. 'జాతీయ జట్టులో 14-15 ఏళ్ల ఆటగాడు ఉండటం చాలా అరుదు. గతంలో సచిన్ టెండూల్కర్ లాంటి ఆటగాడు చిన్న వయసులోనే భారత జట్టులోకి వచ్చాడు. ఇప్పుడు వైభవ్ కూడా అలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాడు. అక్కడి కొత్త వాతావరణ పరిస్థితులకు అతడు అలవాటుపడేందుకు తల్లిదండ్రుల సాన్నిహిత్యం ఉపయోగపడుతుంది' అని సైకియా వివరించారు. ఐపీఎల్ సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన వైభవ్.. 776 పరుగులతో ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు. అంతేకాకుండా 237కు పైగా స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేసి మోస్ట్ వ్యాల్యూబుల్ ప్లేయర్, ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డులనూ సొంతం చేసుకున్నాడీ చిచ్చర పిడుగు. అతడి అద్భుత ఆటతీరును గుర్తించిన బీసీసీఐ.. భారత టీ20 జట్టులో అవకాశం కల్పించింది. కాగా.. దీనికంటే ముందు శ్రీలంకలో ప్రస్తుతం జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్-ఏ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు వైభవ్.

# బీహార్‌లో మరో చిచ్చర పిడుగు

- క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన అక్షరగుప్తా




**పాట్నా,జూన్ 18:** వైభవ్ సూర్యవంశీ 13 ఏళ్లకే ఐపీఎల్ కాంట్రాక్ట్ దక్కించుకుని క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాడు. బిహార్‌కు చెందిన ఈ కుర్రాడు రాజస్థాన్ రాయల్స్ తరఫున గత రెండు సీజన్లలో పరుగుల వరద పారించి ఎన్నో రికార్డులు బ్రేక్ చేశాడు. ఈ ప్రదర్శనతో భారత టీ20 జట్టులోనూ చోటు సంపాదించుకున్నాడు. ఇప్పుడు అదే రాష్ట్రం నుంచి మరో టీనేజీ సంచలనం వెలుగులోకి వచ్చింది. అక్షర గుప్తా అనే అమ్మాయి ఓ మ్యాచ్‌లో 126 బంతుల్లోనే 242.86 స్ట్రయిక్ రేట్‌తో 306 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ, 34 బంతుల్లో సెంచరీ చేసింది. మొత్తం 55 ఫోర్లు, ఎనిమిది సిక్సర్లు బాది వార్తల్లో నిలిచింది. బిహార్ క్రికెట్ అసోసియేషన్ మహిళల అండర్-19 వన్డే ట్రోఫీ టోర్నమెంట్‌లో అక్షర గుప్తా ఈ సంచలన ఇన్నింగ్స్ నమోదు చేసింది. 15 ఏళ్ల అక్షర తూర్పు చంపారన్ జిల్లా రక్సాల్ అనే పట్టణంలో పుట్టి పెరిగింది. 14 ఏళ్ల వయసులోనే అండర్-19 మహిళల జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించింది. బిహార్ తరఫున రెండేళ్ల వ్యవధిలో వరుసగా నాలుగు బీసీసీఐ మహిళా టోర్నమెంట్లు ఆడిన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచింది. సంచలన ఇన్నింగ్స్ ఆడిన అక్షరకు బిహార్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు హర్షవర్ధన్ అభినందనలు తెలిపారు. బిహార్ మహిళా క్రికెటర్లు తమ ప్రదర్శనల ద్వారా రాష్ట్రానికి నిరంతరం కీర్తిని తెస్తున్నారని పేర్కొన్నారు. క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు బీసీఏ నిరంతరం కృషి చేస్తోందని, ఇలాంటి ఇన్నింగ్స్‌లు యువ క్రికెటర్లకు స్ఫూర్తినిస్తాయన్నారు.

# టీజీ20 లీగ్‌కు ప్రచారం..

- సిరాజ్, తిలక్ వర్మ, విజయ్ దేవరకొండకు నోటీసులు..!




భారత క్రికెటర్లు సిరాజ్, తిలక్ వర్మ, సినీ హీరో విజయ్ దేవరకొండకు తెలంగాణ క్రికెట్ సంఘం నోటీసులు పంపింది. హైదరాబాద్ క్రికెట్ సంఘం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ టీ20 లీగ్(టీజీ20)కు ప్రచారం కల్పిస్తున్నారనే ఆరోపణలతో వీరికి లీగల్ నోటీసులు జారీ చేసింది. క్రికెటర్లతో పాటు పలువురు సినీ తారలకు నోటీసులు పంపామని టీసీఏ జనరల్ సెక్రటరీ గురవా రెడ్డి వెల్లడించాడు.భారత క్రికెట్ నియంత్రణ మండలి అనుమతి లేని టీజీ20కి ప్రచారం చేయడం అక్రమమని పేర్కొన్న టీసీఏ చర్యలకు ఉపక్రమించింది. టీసీఏ నుంచి నోటీసులు అందుకున్న వారిలో క్రికెటర్లు సిరాజ్, తిలక్‌తో పాటు మాజీ ఆటగాడు అంబటి రాయుడు, టాలీవుడ్ హీరోలు విజయ్ దేవరకొండ, వెంకటేశ్ దగ్గుబాటిలు ఉన్నారు.

# మల్కాజ్‌గిరిలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

- ట్రిబుల్ రైడింగ్‌పై కొరడా
- ఒక్కరోజే 682 కేసులు..రూ.8.16 లక్షల జరిమానా



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), జూన్18:** రోడ్డు భద్రతను గాలికొదిలేసి, నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలపై ట్రిబుల్ రైడింగ్‌కు పాల్పడుతున్న వాహనదారులపై మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు.కమిషనరేట్ వ్యాప్తంగా గురువారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో (స్పెషల్ డ్రైవ్) ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారీగా కేసులు నమోదు చేశారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి (ఐపీఎస్) ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీలు (జోన్- 1,2) పర్యవేక్షణలో ఈ విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రధాన కూడళ్లు, విద్యాసంస్థల పరిసరాలు, మార్కెట్ ప్రాంతాలు మరియు రద్దీగా ఉండే ట్రాఫిక్ కారిడార్లలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

Malkajgiri Commissionerate
Special Drive Cases on Triple Riding, Dangerous Driving
Upto 2000 hrs Dt: 18.06.2026

| S.No | Police station | Contact | | Non- Contact | | Total | |
|---|---|---|---|---|---|---|---|
| | | Cases | Amount | Cases | Amount | Cases | Amount |
| 1 | Malkajgiri Tr PS | 25 | 30000 | 19 | 22800 | 44 | 52800 |
| 2 | Gopalpuram Tr PS | 21 | 24000 | 45 | 54000 | 66 | 78000 |
| 3 | Jawaharnagar Tr PS | 26 | 31200 | 33 | 39600 | 59 | 70800 |
| 4 | Trimulgherry Tr PS | 33 | 39600 | 24 | 28800 | 57 | 68400 |
| 5 | Alwal Tr PS | 43 | 50400 | 66 | 79200 | 109 | 129600 |
| 6 | Begumpet Tr PS | 21 | 25200 | 28 | 33600 | 49 | 58800 |
| Zone- I | | 169 | 200400 | 215 | 258000 | 384 | 458400 |
| 1 | LB Nagar Tr PS | 44 | 52800 | 10 | 12000 | 54 | 64800 |
| 2 | Vanasthalipuram Tr PS | 12 | 14400 | 52 | 62400 | 64 | 76800 |
| 3 | Uppal Tr PS | 48 | 57600 | 37 | 44400 | 85 | 102000 |
| 4 | Kushaiguda Tr PS | 15 | 18000 | 27 | 32400 | 42 | 50400 |
| 5 | Ghatkesar Tr PS | 20 | 24000 | 33 | 39600 | 53 | 63600 |
| Zone- II | | 139 | 166800 | 159 | 190800 | 298 | 357600 |
| Total | | 308 | 367200 | 374 | 448800 | 682 | 816000 |

Section:
Triple Riding, Dangerous Driving (S 128/177, 184).

**ఒక్క రోజే లక్షల్లో జరిమానాలు:** కేవలం ఒక్కరోజు వ్యవధిలోనే నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 682 కేసులు నమోదు చేసి, రూ. 8,16,000 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ (డీసీపీ) ఒక ప్రకటనలో తెలిపారు.ఈ తనిఖీల్లో ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సై లు, ట్రాఫిక్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **ప్రమాదకరంగా ట్రిబుల్ రైడింగ్:** ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడం వల్ల వాహన నియంత్రణ (బ్యాలెన్స్) తప్పుతుంది.ఇది ప్రమాదాల తీవ్రతను పెంచడమే కాకుండా, తోటి వాహనదారుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతుంది. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి. ఇలాంటి ప్రత్యేక తనిఖీలు మున్ముందు కూడా కొనసాగుతాయి.**మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీస్ విభాగం** వాహనదారులు ఎవరూ ద్విచక్ర వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించవద్దని, సీటింగ్ సామర్థ్యానికి అనుగుణంగానే ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.




# వెంకీ-కల్యాణ్ రామ్ మల్టీస్టారర్..

## అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్‌టైనర్ గ్రాండ్ లాంచ్

టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తి రేపుతున్న భారీ మల్టీస్టారర్ చిత్రానికి ఈరోజు అధికారికంగా అంకురార్పణ జరిగింది. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్ రామ్ తొలిసారి కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా పూజా కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్రరావు, నిర్మాత అల్లు అరవింద్ వంటి సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ సినిమాలో కథానాయికల వివరాలను కూడా చిత్ర బృందం అధికారికంగా వెల్లడించింది. వెంకీ సరసన జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేశ్ నటిస్తుండగా, కల్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి నటించనుంది. దగ్గుబాటి, నందమూరి హీరోల కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్ర నిర్మాణంలో సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంస్థలు భాగస్వామ్యం వహిస్తున్నాయి. జాతీయ అవార్డు విజేత జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి, చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

# విజయ్ కేవలం స్క్రీన్ హీరో మాత్రమే కాదు: సమంత ప్రశంసలు

తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నటుడు జోసెఫ్ విజయ్‌ను ప్రముఖ నటి సమంత రూత్ ప్రభు బుధవారం చెన్నైలో కలిశారు. విజయ్ కేవలం వెండితెరకే పరిమితమయ్యే కథానాయకుడు కాదని, అంతకుమించిన గొప్ప బాధ్యతలను నిర్వర్తించేందుకే ఆయన జన్మించారని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయపడ్డారు. ఈ భేటీ అనంతరం ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక భావోద్వేగపూరితమైన పోస్టును పంచుకున్నారు. "చెన్నైలో అడుగుపెట్టగానే ఈరోజు అనిర్వచనీయమైన ఆనందం కలిగింది. మన ముఖ్యమంత్రిని కలవబోతున్నానన్న ఆలోచన ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. విజయ్ సార్ కేవలం వెండితెర హీరోగా మాత్రమే ఉండాల్సిన వ్యక్తి కాదని నాకు ఎప్పుడూ అనిపిస్తుండేది. ఆయనకున్న ప్రజాబలం, ప్రజలు ఆయన పట్ల చూపే ఆదరణ చూస్తుంటే, ఆయన ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాల్సిన వ్యక్తి అని నా నమ్మకం" అని సమంత తన పోస్టులో పేర్కొన్నారు. అత్యున్నత స్థాయిలో ఉన్న సినీ కెరీర్‌ను వదులుకుని, ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టడం సామాన్యమైన విషయం కాదని, అందుకు ఎంతో ధైర్యం కావాలని ఆమె కొనియాడారు. "అటువంటి సవాలును స్వీకరించే సాహసం కొందరికే ఉంటుంది. తనను నమ్మిన వారి అంచనాలను ఆయన కచ్చితంగా అధిగమిస్తారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని ఆమె తెలిపారు. ఈ నూతన ప్రయాణంలో విజయ్‌కు సంపూర్ణ శక్తి, వివేకం, ధైర్యం చేకూరాలని ఆమె ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ మొత్తం 234 స్థానాలకు గాను 108 సీట్లను సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ క్రమంలోనే ఆయన మే 10న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గతంలో 2016లో విడుదలైన 'తెరి' చిత్రంలో విజయ్, సమంత కలిసి నటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సమంత, నందిని రెడ్డి దర్శకత్వంలో 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తున్నారు.







# ఫేడౌట్ అనుకుంటే బౌన్స్ బ్యాక్..

టాలీవుడ్ లో హీరోయిన్ల కెరీర్ గ్రాఫ్ ఎప్పుడు ఎలా మారుతుందో అంచనా వేయడం చాలా కష్టం. ఒకట్రెండు ఫ్లాపులు పడినా లేదా కాస్త గ్యాప్ వచ్చినా ఇక ఫేడౌట్ అయిపోయారని ఈజీగా డిసైడ్ చేసేస్తారు. టాలెంటెడ్ బ్యూటీ నివేదా పేతురాజ్ విషయంలో కూడా రీసెంట్ గా ఇలాంటి కామెంట్స్ గట్టిగానే వినిపించాయి. తెలుగులో ఆమెకు అవకాశాలు దాదాపు తగ్గిపోయాయనే టాక్ నడుస్తున్న టైమ్ లో.. సడెన్ గా రెండు భారీ ప్రాజెక్ట్స్ లైన్ లో పెట్టి ఇండస్ట్రీకి పెద్ద షాక్ ఇచ్చింది. గతంలో మెంటల్ మదిలో, చిత్రలహరి, బ్రోచేవారెవరురా, అల వైకుంఠపురములో లాంటి సక్సెస్ ఫుల్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్ కు ఆ తర్వాత ఆశించిన స్థాయిలో సరైన బ్రేక్ రాలేదు. ఆమె కెరీర్ పూర్తిగా స్లో అయిపోయినట్లే అనిపించింది. రీసెంట్ గా వచ్చిన సింగ్ గీతం సినిమాలో కూడా ఆమె కేవలం ఒక చిన్న క్యామియో రోల్ కే పరిమితం అయింది. దీంతో ఆల్మోస్ట్ ఆమె కెరీర్ గ్రాఫ్ పడిపోయిందా అనేలా కామెంట్స్ వచ్చాయి. కానీ ఆమె ప్లానింగ్ వేరేలా ఉంది. విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో రాబోతున్న ఆదర్శ కుటుంబం సినిమాలో నివేదా ఒక క్రేజీ ఛాన్స్ దక్కించుకుని అందరి దృష్టి తనవైపు తిప్పుకుంది. త్రివిక్రమ్ సినిమాల్లో లేడీ క్యారెక్టర్స్ కు ఎంత ఇంపార్టెన్స్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ ప్రాజెక్ట్ లో ఆమె రోల్ చాలా పవర్ ఫుల్ గా, సెకండ్ హాఫ్ లో కథను మలుపు తిప్పేలా ఉండబోతోందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది.




# నేటి నుంచి 'పెద్ది'లో మరో ఆరు నిమిషాల కొత్త సన్నివేశాలు

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' చిత్రంలో కీలక మార్పులు చేశారు. విడుదలై రెండు వారాలు పూర్తయిన నేపథ్యంలో ప్రేక్షకులకు మరింత మెరుగైన అనుభూతి కల్పించేందుకు చిత్రంలో కొత్త సన్నివేశాలను జోడిస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. గురువారం నుంచి థియేటర్లలో ప్రదర్శించే వెర్షన్‌లో అదనంగా 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల కొత్త ఫుటేజీని చేర్చనున్నారు. దీంతో సినిమా నిడివి మరింత పెరగనుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. కొత్త సన్నివేశాలతో 'పెద్ది' అనుభూతి మరింత మెరుగవుతుందని పేర్కొంది.

ఇటీవల జాన్వీ కపూర్‌కు సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రం నుంచి తొలగించారనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో కొత్త ఫుటేజీని జోడించడం ఆసక్తికరంగా మారింది. అయితే కొత్తగా చేర్చిన సన్నివేశాల్లో ఏమి ఉంటాయనే విషయాన్ని నిర్మాతలు వెల్లడించలేదు. మరోవైపు, గురువారం నుంచి ఈ చిత్రాన్ని సాధారణ టికెట్ ధరలతో ప్రదర్శించనున్నారు. దీంతో ప్రేక్షకుల ఆదరణ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. జూన్ 4న విడుదలైన 'పెద్ది'కి తొలి రోజుల్లో మంచి స్పందన లభించింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో ఈ చిత్రం బలమైన వసూళ్లు సాధించింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం 14వ రోజున దేశవ్యాప్తంగా రూ.2.45 కోట్ల నికర వసూళ్లు రాబట్టిన ఈ సినిమా మొత్తం ఇండియా నెట్ కలెక్షన్లు రూ.226 కోట్లకు చేరాయి. గ్రాస్ వసూళ్లు రూ.267 కోట్లకు పైగా నమోదైనట్లు సమాచారం. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందన మధ్య ప్రదర్శితమవుతున్న ఈ చిత్రానికి కొత్త సన్నివేశాలు ఎంతవరకు కలిసివస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

# తిరుమల కొండపై సందడి చేసిన 'మా ఇంటి బంగారం' టీమ్



స్టార్ హీరోయిన్ సమంత నటించిన 'మా ఇంటి బంగారం' సినిమా విడుదలకు సిద్ధమైన వేళ, చిత్ర బృందం తిరుమల శ్రీవారి ఆశీస్సులు తీసుకుంది. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో చిత్ర యూనిట్ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. నటి సమంత, ఆమె భర్త, చిత్ర నిర్మాత అయిన రాజ్ నిడిమోరు, దర్శకురాలు నందిని రెడ్డి, నటి-యాంకర్ శ్రీముఖి తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న చిత్ర బృందానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వారికి వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

నందిని రెడ్డి దర్శకత్వంలో ఫ్యామిలీ యాక్షన్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం రేపు జూన్ 19న (శుక్రవారం) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సినిమా విడుదలకు ఒక్కరోజు ముందు చిత్ర విజయం కోసం స్వామివారిని ప్రార్థించినట్లు చిత్ర బృందం తెలిపింది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్, ప్రమోషన్లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.

# 'డ్రాగన్'లో నీల్ నెక్స్ట్ లెవెల్ ప్లాన్.. ఫ్యాన్స్‌కు ఫుల్ ఫీస్ట్!

మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్, కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ ప్యాన్-ఇండియా మూవీ 'డ్రాగన్'. ఇటీవలే ఎన్టీఆర్ బర్త్ డే కానుకగా వచ్చిన గ్లిమ్స్ సోషల్ మీడియాను ఎలా షేక్ చేసిందో మనందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా తాజాగా ఈ మూవీ నెక్స్ట్ షెడ్యూల్‌కు సంబంధించి ఒక మైండ్ బ్లోయింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ క్రేజీ న్యూస్ విన్న నందమూరి ఫ్యాన్స్ ఇప్పుడే థియేటర్లలో పూనకాలు గ్యారెంటీ అని ఫిక్స్ అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం..

**శ్రీలంక కొండల్లో హై-ఓల్టేజ్ యాక్షన్:**

ప్రస్తుతం డ్రాగన్ షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ఇక టీమ్ ముఖ్యమైన సీన్లు షూట్ చేస్తున్నారు. డ్రాగన్ తదుపరి భారీ షెడ్యూల్ కోసం చిత్ర యూనిట్ మొత్తం శ్రీలంకకు పయనం కానుంది. ప్రశాంత్ నీల్ మార్క్ యాక్షన్ సీన్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో మనకు తెలుసు. ఇక శ్రీలంకలోని అద్భుతమైన, కనువిందు చేసే లొకేషన్లలో ఎన్టీఆర్‌పై కొన్ని మైండ్ బ్లాంక్ అయ్యే హై-ఓల్టేజ్ యాక్షన్ సీన్లను ప్లాన్ చేశారు నీల్. వచ్చే నెలలో ప్రారంభం కాబోయే ఈ భారీ షెడ్యూల్‌తో సినిమాకు సంబంధించిన ఒక మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అవ్వబోతోందని సమాచారం.: ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కన్నడ క్రష్, బ్యూటిఫుల్ నటి రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే బాలీవుడ్ ఎగర్‌గ్రీన్ స్టార్ అనిల్ కపూర్, మలయాళ వర్సటైల్ యాక్టర్ బిజూ మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇక ఈ భారీ క్యాస్టింగ్ సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ చిత్రానికి కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

